www.republichindustan.in
RNI REG.NO. TELTEL/2021/83468

# రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక




సంపుటి: 2 సంచిక: 63 | శుక్రవారం 26 జూన్ 2026 | ఆదిలాబాద్ | హైదరాబాద్ | ఎడిటర్ : రాటోడ్ రాజు | పేజీలు : 4 | వెల: రూ.2.00



# తుంగభద్రానదికి 33 కొత్తగేట్లు...

**రూ.51 కోట్లతో 33 కొత్త గేట్ల ఏర్పాటు**
**మూడు రాష్ట్రాల సీఎంలు కలిసి ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి పాటిల్**
**ఒకేవేదికపై డికె,చంద్రబాబు, రేవంత్**

**బళ్లారి, జూన్ 25:** కర్ణాటకలోని హోస్పేటలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని నూతన గేట్లను ప్రారంభించారు. 2024 ఆగస్టులో వచ్చిన వరద ప్రవాహానికి 19వ గేటు కొట్టుకుపోయింది. దీంతో ఆ ప్రాజెక్టును పరిశీలించిన నిపుణుల కమిటీ సూచనతో రూ.51 కోట్లతో 33 కొత్త గేట్లను అమర్చారు. ఈ కార్యక్రమంలో మూడు రాష్ట్రాల జలవనరుల శాఖ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. తుంగభద్ర డ్యాం కొత్త స్పిల్ వే గేట్లను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ముఖ్యమంత్రులు గురువారం మధ్యాహ్నం ప్రారంభించారు. రూ.51కోట్లతో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన 33 కొత్త స్పిల్ వే గేట్లను ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, శివకుమార్ కలసి ప్రారంభించడం విశేషం. గేట్ల ప్రారంభోత్సవం అనంతరం విజయనగర జిల్లా హోసపేటలో జరిగే భారీ బహిరంగ సభకు కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రులు వెళ్లారు. అంతకుముందు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కొప్పల్ జిల్లా మునీరాబాద్ లోని ఆడిటోరియంలో భేటీ అయ్యారు. అంతర్రాష్ట్ర జల వివాదాలకు సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. తొలుత చంద్రబాబు, డీకే శివకుమార్ భేటీ అవ్వగా.. సమావేశానికి రేవంత్ రెడ్డి 15 నిమిషాలు ఆలస్యంగా వెళ్లారు. అనంతరం ముగ్గురు సీఎంలు, కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ నీటి సమస్యలపై కీలక చర్చలు జరిపారు. ఆ తర్వాత అక్కడి నుంచి గేట్ల ప్రారంభోత్సవానికి వెళ్లారు.



# జల వివాదాలను... పరిష్కరించుకుందాం....

2వ పేజీలో...

**పంచాయతిలు కాదు... పరిష్కారాలు ముఖ్యం తుంగభద్ర గేట్ల ప్రారంభం చరిత్రలో నిలవాలి మూడు రాష్ట్రాల పరిధిలో సమస్యలకు పరిష్కారం చూపాలి కేంద్రమంత్రి పాటిల్ దీనిని అవకాశంగా తీసుకోవాలి తుంగభద్రలో 15 టిఎంసిలకు 5 టిఎంసిలే అందుతున్నాయి మునీరాబాద్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి**



తుంగభద్ర నది ఒడ్డున.. బళ్లారి వేదికగా జరిగిన ఈ సమావేశం అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదానికి శాశ్వత పరిష్కారం చూపిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తుంగభద్ర ప్రాజెక్టుకు ఏర్పాటు చేసిన 33 నూతన గేట్ల ప్రారంభోత్సవ

# వరుస భూకంపాలను డబ్లెట్ అంటారు

**ఒకేరోజు పలు దేశాల్లో ప్రకంపనలు**
**కాలిఫోర్నియా, జపాన్, పుల్వామాలోనూ ప్రకంపనలు**



2వ పేజీలో...

**న్యూఢిల్లీ, జూన్ 25:** వెనెజువెలా దేశం శతాబ్దకాలంలో ఎన్నడూ చూడని ప్రకృతి విపత్తును చవిచూసింది. వెనువెంటనే రెండు శక్తిమంతమైన భూకంపాలతో ఉక్కిరిబిక్కిరైంది. తొలి భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.1గా నమోదు కాగా, రెండోరి మరింక తీవ్రత (7.5)తో వచ్చింది. అదే సమయంలో కొంచెం అటూ ఇటుగా అమెరికాలోని కాలిఫోర్నియాలో (5.6), జపాన్ (7.2)లోనూ భూకంపాలు వచ్చాయి. ప్రపంచంలో ఒకే రోజు ఇలా వేర్వేరు చోట్ల పుడమి ఉగ్రరూపం దాల్చ డంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.



2వ పేజీలో...

# వెనిజువెలాకు మోడీ ఆపన్నహస్తం

**సాయం అందిస్తామని ప్రకలన**
**సాయం కోసం సిద్ధంగా ఉన్నామన్న ట్రంప్**

**న్యూఢిల్లీ25:** వెనెజువెలాలో సంభవించిన వరుస నష్టం సంభవించింది. ఇప్పటివరకు 32 మంది ప్రాణాలు కోల్పోగా.. 700 వరకు గాయపడ్డారని తాత్కాలిక అధ్య క్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ వెల్లడించారు.



2వ పేజీలో...

# గతాన్ని మరచి పోండి.. అలాంటి పొరపాట్లు జరగవు

**ఇకముందు మిమ్ములను బాగా చూసుకుంటా**
**వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమే అంటూ.. కార్యకర్తలకు కెటిఆర్ భరోసా**

**వికారాబాద్,జూన్ 25:** వచ్చే ఐదేళ్లు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్యకర్తల బాగోగులు, ప్రజల సంక్షేమం రెండింటిని బ్యాలెన్స్ గా నడిపించే బాధ్యత నాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసానిచ్చారు. 2028లో మీ అందరి దయతో కేసీఆర్ ముఖ్యమంత్రి అయితరు.. అయిన తర్వాత నేను బాధ్యత తీసుకుంటా.. అన్నారు. మీకు రావాల్సిన పదవులు.. జరుగాల్సిన లాభం. మీకు కోరుకునే గౌరవం వచ్చే విధంగా చేసే బాధ్యత నాది. గతం మరిచిపోండి.. చిన్నచిన్నపొరపాట్లు జరిగి ఉండొచ్చు. ఇక్కడ ఉద్యమంలో పనిచేసిన బిడ్డలు కూడా ఉన్నారు. వాళ్లకు కూడా అయ్యో మాకు జరుగాల్సిన న్యాయం జరుగలేదనే భావన ఉండొచ్చు. నేను వారందని ప్రార్థిస్తున్నానని అన్నారు.



**అభివృద్ధిని ఓర్వేలక పోతున్న బావాబామ్మర్దులు**

**ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను ప్రారంభించిన టీపీసీసీ చీఫ్**

# ఎస్టీ రిజర్వేషన్లు ఇందిరమ్మ పుణ్యం

**హైదరాబాద్,జూన్ 25:** ఇందిరాగాంధీ.. ఎస్టీ రిజర్వేషన్ ఇవ్వకపోయిఉంటే నేడు లంబాడీలు, ఎరుకల, యానాదిలు ఈ స్థాయిలో ఉండేవాళ్లు కాదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. లంబాడీల బాగు కోసం పనిచేసే ప్రభుత్వం తమది అని స్పష్టం చేశారు. ఇందిరాగాంధీ గుడిసెలు లేని గ్రామాలు కావాలని అనుకున్నారని.. ఆ దిశగానే తాము ముందుకు వెళ్తున్నామని చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ గిరిజన నేతలు చేపట్టిన ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్, హరీశ్రవు శకం గతమని.. అధికారం పోయిందన్న అక్కసుతో వారిద్దరూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి.. బావాబామ్మర్దులకు నచ్చడం లేదని మహేష్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు తగ్గకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. 1 లక్ష 78 వేల కోట్ల రూపాయలవిదేశీ పెట్టుబడులు తీసుకొచ్చామని తెలిపారు. ఫ్యూచర్ సిటీని మొదలు పెట్టి 5 లక్షల 78 వేలకోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని చెప్పారు. బస్సు యాత్ర ముగింపు కార్యక్రమానికి ప్రియాంక గాంధీని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని మహేష్ కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి కాంగ్రెస్ లంబాడ ఎమ్మెల్యేలు,ఎంపీలు హాజరయ్యారు.



2వ పేజీలో...

# సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి

**కాంగ్రెస్ క్యాడర్ బూత్ విడిచి వెళ్లవద్దు**
**ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపు**

**హైదరాబాద్,25:** సర్పై అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ నేతలకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం మీడియాతో మాట్లాడుతూ.. సర్ క్రియను కాంగ్రెస్ క్యాడర్ అధిగమించాలని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కాంగ్రెస్ నేతలు అంతా

# ప్రజాప్రభుత్వంలో రైతుభరోసాకు పెద్దపీట

**రెండేళ్లలో లక్ష కోట్లు రైతాంగానికి అందజేశాం**
**ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. అప్పులు చేసి ఇస్తున్నాం**
**పదివేల కోట్లు నష్టం వచ్చినా పంటలు కొనుగోలు చేశాం**
**సిఎం సభావేదికను పరిశీలించిన మంత్రి కుమ్మల**



**ఖమ్మం,జూన్ 25:**
ప్రజాప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన కార్యక్రమం రైతు భరోసా అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పా రు. జులై నెలలోనే రైతులకు రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలి పారు. రెండేళ్లలో లక్ష కోట్లు రైతాం గానికి అందజేశామని వెల్లడించారు

2వ పేజీలో...

# పోడు భూముల్లో ఉద్రిక్తత


**చెట్లు నాటేందుకు అటవీశాఖ యత్నం.. అడ్డుకున్న రైతులు**
**జాయింట్ సర్వే అనంతరమే నిర్ణయం తీసుకోవాలని సీఐ సూచన**

2వ పేజీలో...



# జల వివాదాలను పరిష్కరించుకుందాం...

మొదటిపేజీ తరువాయి...



కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 'తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ ముహూర్తం చరిత్రలో నిలిచిపోతుంది 3 తరాల సమస్యలను 33 గేట్ల పునరుద్ధరణ పరిష్కరించబోతోంది. బళ్లార కర్నూలు, అనంతపురం, పాలమూరు సమస్యలు తీరుస్తుంది. తక్కువ మాట్లాడటం అత్యంత వేగంగా పనిచేయడం సీఆర్ పాటిల్ ప్రత్యేకత. అలాంటి వ్యక్తి. కేంద్ర జల శక్తిశాఖ మంత్రిగా ఉండటంతో ఏపీ, వీబీ తెలంగాణ, కర్ణాటకలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని సంపూర్ణంగా విశ్వసిస్తున్నానని అన్నారు. నీటి సమస్యలు పరిష్కరించకపోవడంతో నీరంతా సముద్రంలో ముస్తున్నాయి. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ పాలమూరుకు కేటాయించిన 16 టీఎంసీలలో కేవలం 5 టీఎంసీలు మాత్రమే వాడుకోగలుగుతున్నాం.దాదాపు 10 టీఎంసీల నీరు మా వరకూ రావట్లేదు.. రాజోలిబండ సమస్యను సీఆర్ పాటిల్, చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పనులు చరిత్రలో నిలుస్తాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పాలమూరు వలసల గురించి తనకు అవగాహన ఉందని తెలిపారు. మూడు రాష్ట్రాల కరువు జిల్లాలకు ఇది పరిష్కారం చూపబోతోందని పేర్కొన్నారు. గురువారం తుంగభద్ర ర్యాం కొత్త స్పిల్ వే గేట్లు ప్రారంభించాడ, ర్ణాటక కొప్పల్ జిల్లా మునీరాబాద్ బహిరంగ సభలో సీఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు, డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. కర్నూలు, అనంతపురం రైతుల రైతుల సమస్యలు తనకు తెలుసు అని చెప్పంకొచ్చారు. మనందరి కష్టాలు, సమస్యలు తెలిసిన నాయకుడు చంద్రబాబు అని సీఎం రేవంత్రెడ్డి ప్రశంసించారు. మూడు రాష్ట్రాల మధ్య నీటి సమస్య పరిష్కారానికి అడుగులు పడుతున్నాయని తెలిపారు. నీటి సమస్యలు పరిష్కరించుకోకపోవడంతో నీరు సముద్రం పాలవుతోందని చెప్పారు. మూడు రాష్ట్రాల మధ్య నీటి చర్చలు కొలిక్కి వచ్చాయని అన్నారు. తుంగభద్ర నుంచి 10 టీఎంసీల నీరు తమకు రావడం లేదని

చెప్పారు. రైతులకు న్యాయం జరగాలని తాము ఆశిస్తున్నామని అన్నారు. చరిత్రలో ఈరోజు సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుందని తెలిపారు. తనుకు పంచాయితీలు వద్దని.. పరిష్కారం కావాలని సీఎం రేవంత్రెడ్డి పేర్కొన్నారు. రాయలసీను, తెలంగాణలోని లక్షలాదిమంది రైతుల సమస్యకు తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పరిష్కారమని సీఎం కేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. నీటి సమస్యను పరిష్కరించకి పోవడంతోనే పాలమూరు వాసులు వలసలు వెళ్లాల్చి వస్తోందని అన్నారు. నీటి సమస్యలు ఓ దాబిక్కి వచ్చాయని.. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్తో చర్చించామని తెలిపారు. తుంగభద్రలో పూడికతీతకు సంబంధించిన వ్యవహారంపై కేంద్రమంత్రితో చర్చించామని అన్నారు. తుంగభద్ర నది ఒడ్డున జరిగిన చర్చలు అంతరాష్ట్ర జల వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతాయని తెలిపారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక నీటి సమస్యను సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పుకొచ్చారు. ఆయన ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తారనే నమ్మకం తమకు ఉందని సీఎం దేవంకీ రెడ్డి పేర్కొన్నారు

# సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి...

ఈపక్రియను పరిశీలించాలన్నారు. రెండు చోట్ల ఓటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. నెల రోజుల పాటు బీఎల్ వోలు బూత్ను విడిచి వెళ్లొద్దని ఆదేశించారు. ప్రతి పది బూత్లకు ఒక సూపర్వైజర్ను, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక సూపర్వైజర్ ను పెడుతున్నామన్నారు. బీఎల్ వోలతో నాయకులు నిరంతరం టచ్లో ఉండి.. సర్ జరిగే విధానాన్ని పరిశీలించాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 36 వేలకు పైగా పోలింగ్ బూత్లలో ఎస్ఐఆర్ పక్రియ కొనసాగుతోందన్నారు. ఇప్పటికే అన్ని పోలింగ్ బూత్లలో బీఎల్ ఏలను నియమించామని తెలిపారు. ఎస్.ఐ.ఆర్ను సీరియస్ గా తీసుకోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జిలకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. బిహార్ లో 76 లక్షల ఓట్లు, పశ్చిమ బెంగాల్లో లో 90 లక్షల ఓట్లను తొలగించారని.. ఆ రెండు రాష్టాల్లోనూ బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు. కేరళలో కాంగ్రెస్ కార్యకర్తలు ముందుగానే అలర్ట్ కావడంతో కాపాడుకోగలిగామని ఎంపీ వెల్లడించారు. ఇప్పుడు తెలంగాణలోనూ అదే జరగబోతోందన్నారు. నెల రోజుల పాటు జరిగే సర్ పక్రియలో బీఎల్ వోలు మూడు సార్లు ఇంటికి వచ్చే ప్రయత్నం చేస్తారన్నారు. తెలంగాణలో ఇప్పటికే 1 కోటి 2 లక్షల ఓట్లను అనా మ్యాప్ చేశారని.. అంటే దాదాపు 33 శాతం ఓట్లు అని మ్యాప్ అయ్యాయని తెలిపారు. బీఎల్ వోలు అప్రమత్తంగా లేకపోతే కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న ఓట్లు కూడా తొలగిపోయే అవకాశం ఉందన్నారు. 2002 ఓటర్ లిస్ట్, 2025 ఓటర్ లిస్ట్, అన్ మ్యాప్ ఓటర్ లిస్ట్ను దగ్గర పెట్టుకుని పరిశీలించాలని సూచించారు.

# వరుస భూకంపాలను డబ్లెట్ అంటారు

మొదటిపేజీ తరువాయి...



ఈ భూకంపాల మధ్య ఏమైనా సంబంధం ఉందా..? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అయితే, దీనికి 'కాదు' అనే సమాధానం ఇస్తున్నారు. కాలిఫోర్నియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన భూకంప శాస్త్రవేత్త డాక్టర్ లూసీ జోన్స్, ఈ భూకంపాలు వేర్వేరు ఫాల్ట్ సిస్టమ్స్ (ఫలకాలు కలిసే సరిహద్దులు, పగుళు ప్లేట్ బౌండరీల్లో సంభవించాయి. అంటే వాటి మధ్య సంబంధం లేదని అర్ధం. ఒకదానిని మరొకటి ప్రేరేపించలేదు. ఒక చోట సంభవించే భారీ భూకంపాలు.. వేల మైళ్ల దూరంలో మరో భూకంపానికి దారితీసే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని జోన్స్ వెల్లడించారు. ఇలా ఒకే సమయంలో వేర్వేరు చోట్ల భూమి కంపించడం అనేది యాదృచ్ఛికమేనని చెబుతున్నారు. ఒక ప్రాంతంలో భూకంపం రావడమనేది అనూహ్యంగా జరిగే సంఘటన కాదు. కొన్ని దశాబ్దాలు, శతాబ్దాలుగా భూగర్భంలో ఒత్తిడి పేరుకుపోయి.. ఫలకాలు ఒకదానికొకటి రాసుకోవడం వల్ల ఇవి సంభవిస్తుంటాయి. అయితే భూకంపాలు సరిగ్గా ఎప్పుడు వస్తాయనేది అంచనా వేయడం అసాధ్యమే అయినా.. ఇలా ఒక్కసారిగా భూమి కంపించడం ఒక చక్రంలా జరిగే పక్రియేనని జోన్స్ పేర్కొన్నారు. కాగా.. జమ్మూకశ్మీర్లోని పుల్వామాలో 3.5 తీవ్రతతో భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. బధవారం సాయంత్రం నుంచి ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో భూకంపాలు రాగా.. గురువారం తెల్లవారుజామున పుల్వామాలో భూమి కంపించిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. భూకంప కేంద్రం నేపాల్లో 15 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు పేర్కొన్నారు. ఇక. జపాన్లో తొలుత భూకంప తీవ్రత 6.9 అని రాగా.. తర్వాత దానిని 7.2గా సవరించారు. చాలా తక్కువ వ్యవధిలో అంటే కొన్ని సెకన్ల నుంచి నిమిషాల తేడాతో దాదాపు ఒరే తీవ్రత గల రెండు భూరంపాలు ఒకే ప్రాంతంలో సంభవించడాన్ని 'ఎర్త్ క్వేక్ డబ్లెట్' అంటారు. ఒకసారి భూకంపం వచ్చిన తర్వాత తక్కువ తీవ్రతతో చిన్న చిన్న ప్రకంపనలు రావడం సహజమే. కానీ డబ్లెట్ విషయానికొస్తే.. వెండోసారి వచ్చే భూకంపం కూడా దాదాపు మొదటిదానంత తీవ్రంగా ఉంటుంది. ఇప్పుడు వెనెజువెలాలో 39 సెకన్ల వ్యవధిలో వరుస భూకంపాలు వచ్చాయి. దీంతో ఇప్పుడు. ఈ దేశ పరిస్థితిని శాస్త్రవేత్తలు 'ఎర్త్క్వేక్ డ్లబెట్'గా పిలుస్తున్నారు. వెనెజువెలాలో ఈస్థాయిలో భూకంపం 1900 సంవత్సరంలో వచ్చింది. అప్పుడు దాని తీవ్రత 7.7 నమోదైంది. దాంతో రాజధాని సమీప ప్రాంతాలు ప్రభావితమయ్యాయి. మళ్లీ 2018లో 7.3 తీవ్రతతో భూమి కంపించినప్పటికీ. ఆస్తి, ప్రాణనష్టం ఇప్పటితో పోలిస్తే తక్కువగానే సంభవించింది.

# వెనిజువెలాకు మోడీ ఆపన్నహస్తం

మొదటిపేజీ తరువాయి...

రాజధాని నగరం కరాకస్, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో భూకంప తీవ్రత ధాటికి భవనాలు కూలిపోవడంతో.. శిథిలాల కింద అనేక మంది చిక్కుకున్నారు. దాంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెప్తున్నారు. ఈ విపత్తు సమయంలో ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ఆపన్నహస్తం సాచాయి. వెనెజువెలా ప్రకృతి విలయంపై ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో ఆ దేశానికి అండగా ఉంటామని ఎక్స్ వేదికగా వెల్లడించారు. సహాయసహకారాలు అందిస్తామని ప్రకటించారు. వెనెజువెలా ప్రజలకు సహాయం చేయడానికి అమెరికా సిద్ధంగా ఉందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్రూత్లో పోస్టు పెట్టారు. ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేలా సంసిద్ధంగా ఉండాలని అన్ని ఏజెన్సీలను ఆదేశించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వెనెజువెలా ప్రజలను గొప్ప స్నేహితులుగా అభివర్ణించారు. ఇప్పటికే సహాయక బృందాలను మోహరించామని అమెరికా విదేశాంగమంత్రి మార్కో రూబియో వెల్లడించారు.

# ప్రజాప్రభుత్వంలో రైతుభరోసాకు పెద్దపీట

మొదటిపేజీ తరువాయి...



తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి పంటను పంటను కొనుగోలు చేశామని అన్నారు. ఏడాదికి పది వేల కోట్లు నష్టం వచ్చినప్పటికీ కొనుగోలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని రైతులందరికీ కలిపి రైతు భరోసా కింద రూ.9 వేల కోట్లను ముఖ్యమంత్రి విడదల చేయనున్నారన్నారు. ఈ సభకు రైతు ఆశీర్వాద సభగా రైతులే నామకరణం చేశారని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని చింతకాని మండలం మర్కేపల్లి క్రాస్ రోడ్డులో ఈనెల 30వ జరిగే సీఎం రేవంత్ రెడ్డి త రెడ్డి బహిరంగ సభ స్థలాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రష్ట్రంలో ఉందని, నిధుల కొరత ఉందని అయినా రైతాంగానికి అండగా ఉండాలని అప్పుచేసి మరీ రైశుభరోసా ఇస్తున్నామని చెప్పారు. ఈనెల 28న రైతు ఎగ్జిబిషన్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. 28, 29 రెండు రోజుల పాటు వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సభా ప్రాంగణంలో అందుబాటులో ఉంటారన్నారు. 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ జరుగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. భారత దేశంలో అత్యధికంగా పంటలు పండించిన రాష్ట్రం తెలంగాణ అని మంత్రి అన్నారు. వ్యవసాయ వ్యవసాయ రంగంలో పంటమార్పిడి విధానంలో అయిల్ ఫాం సాగును ప్రోత్సహిస్తు న్నామన్నారు. భవిష్యత్తులో ప5 వేల ఎకరాలను రైతులు సాగు చేసే విధంగా సహకారం అందజేస్తు న్నామని చెప్పారు. దేశంలో తెలంగాణాలోనే అత్యధిక ఆయిల్ ఫాం సాగు జరుగుతోందన్నారు. పామాయిల్ ఫ్యాక్టర నిర్మాణం శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఏ రకాల వరి అండబాటులో ఉందని రైతాంగానికి తుమ్మల తెలియజేశారు. వాతావరణ పరిస్థితులను బట్టి రైతులు పంటల సాగుపై దృష్టి సాదించాలన్నారు. బ్లాక్ మార్కెట్లో యూరియా ఉంచుతున్నారని... నిల్వ చేసి అధిక ధరలకు అమ్మేందుకు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎవరూ కూడా భయపడవద్దనీ.. అందరికీ యూరియా అందిస్తామని స్పష్టం చేశాడు. యూరియా కోసం ప్రత్యేక యాప??న తీసుకొచ్చామని.. అందులో అన్ని వివరాలు ఉన్నాయన్నారు. యూరియా కోసం తెచ్చిన యాప్ దేశానికే ఆదర్శమని ప్రధాని మోదీ కూడా. ప్రశంసించే పరిస్థితి ఉండన్నారు రైతాంగం పాడి పంటపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. అత్యధికంగా పురుగుల మందులు వాడుతున్నారని ఇక్కడి పంటలను విదేశాలు రిజెక్ట్ చేస్తున్నాయన్నారు.

# గతాన్ని మరచి పోండి అలాంటి పొరపాట్లు జరగవు

మొదటిపేజీ తరువాయి...



వేవెళ్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తం సమావేశం, ఎస్ఐఆర్ శిక్షణా రార్యక్రమంలో కేటీఆర్ చూ మాట్లాడుతూ... గతంలో లాగా చిన్నదిన్న పొరపాట్లు జరుగకుండా చూసుకుంటమని నేను మీరు మాటిస్తున్నానన్నారు. వాస్తవానికి మొత్తం ప్రభుత్వం మీద దృష్టి పెట్టినం. పార్టీ మీద ఎక్కువ దృష్టి పెట్టలేదు. కొత్త రాష్ట్రం, కొత్త సంసారం కాబట్టి పునాది గట్టిగా పడాలి అని.. మన రాష్ట్రం నవ్వే వాళ్ళ ముందు జారిపడొద్దని.. మీకు పరిపాలన చేతనైతదా అన్నోళ్లను నోళ్ళు మూయి మూయించాలే.. మంచిగా నడిపించాలని ఆలోచన చేసాం తప్ప నేరే ఆలోచన చేయలేదని అన్నారు. ఒక సైనికుడు శాంతి సమయంలో ఎంత చెమట చిందిస్తే, యుద్ధంలో అంత తక్కున రక్తం కారుతుంది. మీ ఈ టైంలో పార్టీని బండజస్తుగా నిర్మాణం చేసుకుంటే రేపు ఎన్నికలు వచ్చినంక ఆగమాగమయ్యే బాధ తప్పంతది.. మీకు బసీ కార్డు వస్తది.. అ బడ్ కార్డు రేపు మన ప్రభుత్వం వచ్చినంక జేబులో పెట్టుకొని పోతే అ ఆఫీసర్ అయినా "పోలీసోడు అయినా కేసీఆర్ మనిషి వచ్చిందు "పని చేయాలని మీకు గౌరవమిచ్చి పనిచేసే పరిస్థితి ఉంటది. మంచి ఐడి కార్డు తయారుచేసి ప్రతీ కార్యకర్తకు ఇస్తం. మిమ్మల్ని రాబోయే 5 సంవత్సరాలు మాత్రం గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ జరుగకుండా ఉద్యమ కారులను కానీ, కార్యకర్తలను కానీ కనుపులో పెట్టుకొని చూసుకునే బాధ్యత తీసుకుంటానన్నారు. ప్రభుత్వం లేదు.. పవర్ లేదు కానీ గర్వంగా ఎక్కడనిపిస్తుందంటే ఎమ్మెల్యే పోయినా.. ఎంపీ పోయినా.. అధికారం పోయినా అంతమంది సోదరులు అక్కడికొచ్చి మీరు వేస్తున్న ప్రకటన మామూలు ప్రకటన దు.. ఇది కాంగ్రెస్, వీజేపీ పార్టీ గుండెల్లో రైళ్లను ఉరికించే గొప్ప దృశ్యం ఇక్కడ కనిపిస్తుందని చేవెళ్ల సమావేశాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మీ అందరికీ తెలుసు మనకు అధికారం పోయి రెండున్న రేళ్లయింది. ఎన్నికల ముందేమో నేను గుంపు మేస్త్రీని. రియల్ ఎస్టేట్ అంటేనే రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి అంటేనే రియల్ ఎస్టేట్ అని ఫోజులు కొట్టిండు. ఇవాళ రియల్ ఎస్టేట?్న ఏం చేసిందు మరి.. బొంద పెట్టింది... వంద ఫీట్ల అడుగులో పాతిపెట్టే పని చేసిందని మండిపడ్డారు. మన ప్రభుత్వం, పెద్దలు కేసీఆర్ ఉన్నప్పుడు షాబాద్లో చందన్ వెల్లిలోకానీ, సీతారాంపూర్లో కానీ ఎకరం 30 లక్షలుండేది. కానీ అక్కడ ఇండస్ట్రియల్ పారిశ్రామిక పార్క్ తీసుకొచ్చిన తర్వాత అక్కడ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కంపెనీలు ఒక మెక్రోసాఫ్ట్, అమెజాన్ వెల్స్పన్ ఇతర కంపెనీలు తీసుకొచ్చిన తర్వాత నేడు ఎకరం 3 కోట్లకు తక్కువ షాబాద్లో లేని పరిస్థితి ఉంది. అదే రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత లక్షల మంది కియల్ ఎస్టేట్ మీద ఆధారపడి పనిచేసుకునే తమ్ముళ్లు, చెం–లలల్లందరూ ఇవాళ దివాళా తీసే పరిస్థితి వచ్చిందన్నారు. వాస్తవేంటంటే ఎన్నికలకు ముందు ఎకరం కోటి రూపాయలు పలికింది కూడా ఆవాళ కనీసం రూ.50 లక్షలు, రూ.60 లక్షలకు కూడా కొనేందుకు ఎవరూ సిద్ధంగా లేరన్నారు. కారణమైన పరిస్థితి ఉంది. ఎందుకీ పరిస్థితి ఉందనేది మనం ఆలోచన చేసుకోవాల్సి ఉందని కేటీఆర్ గుర్తు చేశారు.

# పోడు భూముల్లో ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి...







**సిర్పూర్(యు), 25:** జిల్లాలోని జైనూర్ మండలం గ్రామపంచాయతీ పరిధిలోని పొలాస గ్రామ శివారులో( సిర్పూర్ యు పరిధిలో )గురువారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సిర్పూర్ యు, జై నూర్ మండలాలకు చెందిన కొంతమంది పోడు రైతులు దశాబ్దాలుగా సిర్పూర్ యు మండల పరిధిలో సాగు చేస్తున్న పోడు భూముల్లో అటవీశాఖ అధికారులు గురువారం మొక్కలు నాటేందుకు సిద్ధం కావడంతో రైతులు, ప్రజాప్రతినిధులు అడ్డుకున్నారు. దీంతో కొంతసేపు రైతులు, అటవీశాఖ అధికారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం.. పొలాస గ్రామ శివారులో సుమారు 21 మంది రైతులు 1965 నుంచి సుమారు 50 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నారు. ఈ భూములు అటవీ భూములేనంటూ అటవీశాఖ అధికారులు జేసీబీతో పాటు సుమారు 30 మంది సిబ్బందితో అక్కడికి చేరుకుని మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న రావుజీగూడ సర్పంచ్ జాదవ్ బాహురావు, మాజీ ఉపసర్పంచ్ షేక్ ఖలీల్తో పాటు రైతులు అక్కడికి చేరుకుని పనులను అడ్డుకున్నారు.

### రైతుల వాదన ఇదే...

తాము గత 50 ఏళ్లకు పైగా ఈ భూములను సాగు చేస్తున్నామని, ఇందుకు సంబంధించిన వివరాలు రెవెన్యూ రికార్డుల్లో ఉన్నాయని రైతులు అధికారులకు తెలిపారు. రెవెన్యూ శాఖ రికార్డులను పరిశీలించకుండా భూములను అటవీ భూములుగా పేర్కొనడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు.

### రంగంలోకి దిగిన పోలీసులు....

సమాచారం అందుకున్న జైనూర్ సీఐ రమేష్ పోలీసు సిబ్బందితో అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. రైతులు, అటవీశాఖ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రెవెన్యూ, అటవీశాఖల సంయుక్త సర్వే నిర్వహించి, రైతులు చూపించే ఆధారాలను పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు.అయితే జిల్లా అటవీశాఖ అధికారుల ఆదేశాల మేరకే తాము వచ్చినట్లు అటవీశాఖ అధికారులు స్పష్టం చేసినట్లు తెలిసింది. పది రోజుల్లో భూములపై తమ హక్కులను నిరూపించే ఆధారాలను సమర్పించాలని రైతులకు గడువు ఇచ్చారు. గడువులోపు ఆధారాలు సమర్పించకపోతే తిరిగి వచ్చి అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని పేర్కొన్నట్లు సమాచారం.సీఐ జోక్యంతో పరిస్థితి సద్దుమణిగింది. రైతులు ఆధారాలు సమర్పించేందుకు అంగీకరించగా, అటవీశాఖ అధికారులు వెనుదిరిగారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ బాహురావు, మాజీ ఉపసర్పంచ్ షేక్ ఖలీల్, గ్రామ పటేల్ కురుసంగ్ ప్రసాద్, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన లింగాపూర్ ఉపసర్పంచ్



**,సిర్పూర్(యు),లింగాపూర్ 25:** లింగాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఉపసర్పంచ్ చతుర్ శావ్ తన అనుచరులతో కలిసి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సమక్షంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సుగుణక్క పార్టీ కండువా కప్పి చతుర్ శావ్‌ను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసంతోనే పార్టీలో చేరినట్లు చతుర్ శావ్ తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం లభిస్తోందని, ఆ కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని సుగుణక్క పేర్కొన్నారు. పార్టీలో చేరిన నాయకులకు తగిన గుర్తింపు, ప్రాధాన్యం కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థిని అదృశ్యం

### హాస్టల్ గోడ దూకి వెళ్లినట్లు సీసీటీవీలో నమోదు
### ప్రత్యేక బృందాలతో పోలీసుల గాలింపు

**,రెబ్బెన/ ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 25:** జిల్లా లోని రెబ్బెన మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని అదృశ్యమైన ఘటన కలకలం రేపుతోంది. కళాశాల హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థిని తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో హాస్టల్ ప్రహరీ గోడ దూకి బయటకు వెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజీలో నమోదైనట్లు సమాచారం. విద్యార్థిని కనిపించకపోవడంతో కళాశాల యాజమాన్యం ఆందోళనకు గురై, ప్రిన్సిపాల్ పోలీసులకు సమాచారం అందించారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీఐ సంజయ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విద్యార్థిని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. విద్యార్థిని అదృశ్యానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు. విద్యార్థిని ఆచూకీకి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ఘటనపై పూర్తి వివరాలు తెలి

## అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చాలి



**సిర్పూర్(యు), 25:** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరును గుర్తించి ఓటరు జాబితాలో చేర్చాలని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం సిర్పూర్ (యు) మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓటరు జాబితాల పరిశీలనను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలని బీఎల్ఏలు, పార్టీ నాయకులకు సూచించారు. ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలను పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడికి ఆ హక్కు అందేలా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, సవరణల ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నా

## గడువులోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయడం అభినందనీయం

### అధికారులను సత్కరించిన కలెక్టర్ హరిత



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 25:** జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంలో అధికారుల కృషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ తరపున సన్న రకం బియ్యంతో తయారుచేసిన ఏడు రకాల పిండి వంటల కిట్లను సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యాసంగి సీజన్‌లో రికార్డు స్థాయిలో 1.50 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు జరిగిందన్నారు. జిల్లాలో వరితో పాటు మొక్కజొన్న, జొన్నల కొనుగోళ్లను కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణలో సమన్వయంతో పనిచేసిన అధికారుల సేవలను ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో కొనుగోలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ మౌలిక సదుపాయాల బలోపేతమే లక్ష్యం

### కాగజ్‌నగర్ డివిజన్‌లో సీఎండీ వరుణ్‌రెడ్డి విస్తృత పర్యటన
### ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరాకు ఇంటర్‌లింకింగ్ లైన్లు..
### భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 25:** వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నామని టీజీఎన్‌పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. గురువారం జిల్లాలోని కాగజ్‌నగర్ డివిజన్‌లో ఆయన విస్తృతంగా పర్యటించి విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి పనులను పరిశీలించారు. దహెగాం నుంచి బెల్లంపల్లి డివిజన్ పరిధిలోని కన్నెపల్లి వరకు చేపట్టిన 20 కిలోమీటర్ల ఇంటర్‌లింకింగ్ లైన్ పనులను పరిశీలించిన సీఎండీ, ఈ లైన్ వారం రోజుల్లో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. దీంతో దహెగాం, పెంచికల్‌పేట పరిసర ప్రాంతాలకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందుబాటులోకి వచ్చి, సాంకేతిక లోపాలు లేదా భారీ వర్షాలు, ఈదురుగాలుల సమయంలోనూ విద్యుత్ సరఫరా కొనసాగించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం బెజ్జూరు, దహెగాం, కౌటాల, సిర్పూర్(టి) 33/11 కేవీ ఉపకేంద్రాలను సందర్శించిన ఆయన, అక్కడ చేపట్టిన మరమ్మతులు, నిర్వహణ పనులను అభినందించారు. ఆపరేషన్ సిబ్బందితో మాట్లాడిన సందర్భంగా క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సమయంలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎల్‌సీ యాప్ ద్వారానే అనుమతులు తీసుకుని పనులు చేపట్టాలని, భద్రతా పరికరాలు లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ పని చేయవద్దని హెచ్చరించారు. పనులు ప్రారంభించే ముందు ప్రతి ఉద్యోగి ఒక నిమిషం సమయం కేటాయించి భద్రతా ప్రమాణాలను పరిశీలించాలని సూచించారు. ఈ చర్య ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించడంతో పాటు సిబ్బంది ప్రాణాలను రక్షించవచ్చని పేర్కొన్నారు. ప్రమాదకరంగా ఉన్న లైన్లు, వంగిన విద్యుత్ స్తంభాలను వెంటనే సరిచేయాలని, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ గద్దెలను ఎత్తు పెంచాలని అధికారులను ఆదేశించారు. లూజ్ లైన్ల వద్ద మధ్య స్తంభాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అటవీ ప్రాంతమైన వేంపల్లి నుంచి పెద్దబండ వరకు, సారసాల నుంచి ఎల్కపల్లి వరకు సుమారు 19 కిలోమీటర్ల మేర కవర్డ్ కండక్టర్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో చెట్లు విరిగి లైన్లపై పడటం వల్ల ఏర్పడే అంతరాయాలను తగ్గించడంలో ఇవి ఉపయోగపడతాయని వివరించారు. బెజ్జూరు నుంచి కర్జవల్లి వరకు చేపట్టిన 20 కిలోమీటర్ల ఇంటర్‌లింకింగ్ లైన్ పనులను వారం రోజుల్లో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సంస్థ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో డివిజనల్ ఇంజనీర్ సి. నాగరాజు, డీఈ టెక్నికల్ సుధాకర్, ఈఈ సివిల్ శ్రీనివాస్‌తో పాటు ఏఈలు, ఏడీఈలు, ఇతర ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటింటి ఓటర్ల సర్వే ప్రారంభం



**సిర్పూర్(యు), 25:** ఓటర్ల జాబితా ప్రక్షాళన, కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ ప్రక్రియలో భాగంగా లింగాపూర్ మండలంలోని చోర్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటి ఓటర్ల సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీఎల్ఏలు, బీఎల్‌వోలు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటర్ల వివరాలను సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మర్సుకోల అనసూయ జూగాదిరావు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకుడు ఓటరుగా నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. మరణించిన వారి పేర్ల తొలగింపు, రెండు చోట్ల ఓటు నమోదు ఉన్న వారి వివరాల సవరణ, వలస వెళ్లిన వారి వివరాల నవీకరణ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వీరబాబు, సోయం విజయలక్ష్మి, బీఎల్‌ఏలు, బీఎల్‌వోలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. **సిర్పూర్ (యు), జూన్ 25:** మండల కేంద్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2026 కార్యక్రమాల్లో భాగంగా ఇంటింటి సర్వే ప్రక్రియను గురువారం ఘనంగా ప్రారంభించారు. పంచాయితీ కార్యదర్శి కనకా అవినాష్, బూత్ స్థాయి అధికారి (బీఎల్‌ఓ) జాదవ్ దేవికాతో కలిసి ఈ సర్వేను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని ప్రతి ఇంటినీ సందర్శించి ఓటర్ల వివరాలను సేకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, మార్పులు చేర్పులు ఉంటే ఈ సర్వే ద్వారా సరిచేసుకోవచ్చని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కారోబారి సంజీవ్, తదితరులు పాల్గొని సర్వే ప్రక్రియను పర్యవేక్షించారు.

**,తిర్యాణి 25:** ఓటరు జాబితా ప్రక్షాళన కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మందగూడ సర్పంచ్ తుంరం గోపాల్ అన్నారు. బీఎల్‌ఓతో కలిసి ఇంటింటి ఓటరు సర్వేలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులంతా వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి వివరాలను తెలియజేయడం ద్వారా జాబితా ఖచ్చితత్వం పెరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా గ్రామస్థులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. సర్వే సిబ్బందికి సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.



సర్పంచ్ తుంరం గోపాల్



## మేలుకో ఓ యువతరం!


మత్తు మార్గాల చీకట్లను వీడి,
జ్ఞాన దీపాల వెలుగుల వైపు నడిచి
నీ రేపటి భవిష్యత్తును బంగారంగా మార్చుకో
భావితరాలకు ఒక గొప్ప ఆదర్శంగా నిలువు.
గంజాయి కోరల్లో నీ జీవితాన్ని బలిచేయకు
డ్రగ్స్ రొంపిలో నీ విలువైన కాలాన్ని ముంచకు
కన్నవారి కళ్లల్లో కన్నీటిని మిగల్చకు
నవసమాజ నిర్మాణానికి నీవు వెన్నుదన్నుగా నిలువు.
పుస్తకాలే నీకు నిజమైన స్నేహితులని నమ్ము
అక్షరాల ఆయుధంతో అజ్ఞానపు చీకట్లను చీల్చు
చదువు సాధనతో నీ గమ్యాన్ని ముద్దాడు
శిఖరాలను అధిరోహించే ధీరుడివై సాగిపో.
క్షణికానందం ఇచ్చే మత్తుకు బానిస కాకు
నీలోని అపారమైన మేధస్సుకు సంకెళ్లు వేయకు
ఆలోచనల పదునుతో కొత్త ఆవిష్కరణలు చేయు
దేశ ప్రగతి చక్రంలో ఒక కీలకమైన పాత్ర పోషించు.
అమ్మానాన్నల కలలను నిజం చేసే బాధ్యత నీది
సమాజంలో తలఎత్తుకు జీవించే గౌరవం నీది
మత్తును వదిలి విద్యను నీవు గట్టిగా హత్తుకో
విజయ తీరాల వైపు నీ అడుగులను వేగంగా సాగించు!!




(నేడు అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం)
జాటావత్ రాజు
(యువ కవి, రచయిత)
తెలంగాణ విశ్వవిద్యాలయం,
నిజామాబాద్



## జిల్లా గ్రంథాలయ ఇన్‌ఛార్జ్ కార్యదర్శిగా ప్రవీణ బాధ్యతలు



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 25:** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో చైర్మన్ కామ్డే అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కె. ప్రవీణ ఇన్‌ఛార్జ్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రవీణ మాట్లాడుతూ జిల్లా విద్యార్థులు, పాఠకులకు నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు కొత్త పుస్తకాలతో పాటు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఉద్యోగాలు సాధించేలా విద్యార్థులు కష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది స్వర్ణలత, సరూప, సదానందం, సతీదేవి, సయ్యద్ సలీం, రామయ్య, గోపి, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు వేయకపోతే... నిరసన జ్వాలలు తప్పవు!

**మౌనంగా ఉంటే మా ఓపికను చేతగానితనంగా భావించకండి**

**అధికారుల తీరుపై మండిపడిన రాజ్‌గోండ్ సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గుణవంత్ రావు**



**తిర్యాణి 25:** ఏళ్ల తరబడి తిర్యాణి మండల ప్రజలు రోడ్డు కోసం ఎదురుచూసి అలసిపోయారు. ఇక మాకు ఓపిక లేదు.. మా సహనం నశించింది. వెంటనే రోడ్డు సౌకర్యం కల్పించకపోతే, కచ్చితంగా తిర్యాణి మండలంలోని అన్ని సామాజిక, ఆదివాసీ మరియు మహిళా సంఘాలు ఏకమై.. రాజకీయాలకు అతీతంగా రోడ్డెక్కుతామని రాజ్‌గోండ్ సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు మడావి గుణవంత్ రావు అన్నారు.మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి సరైన మార్గం లేకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మా మండలంలోని మంగి, గుండాల, కౌటాగాం, గోపేరా, గోవేనా గ్రామాల ప్రజల పరిస్థితి చూస్తుంటే.. అసలు మా మండలం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోనే ఉందా? లేక వేరే గ్రహంలో ఉందా? అని అనుమానం కలుగుతోంది. అభివృద్ధి ఫలాలు మాకు ఎందుకు అందడం లేదు? గిరిజన ప్రాంతాల్లో రోడ్డు వేయడానికి అటవీ శాఖ అనుమతులు ఒక సాకుగా మారిపోయాయి. ఇప్పటికైనా అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి అటవీ అనుమతులను వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

రోడ్డు లేక మారుమూల గ్రామాల్లో గర్భిణులు, రోగులు పడుతున్న నరకం వర్ణనాతీతమని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, హామీలు వస్తున్నాయి తప్ప.. నేల మీద రోడ్డు పడటం లేదన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు మమ్మల్ని నిర్లక్ష్యం చేస్తున్న తీరును చూస్తుంటే, 'మేము తిర్యాణి మండలంలో పుట్టడం శాపమా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై మౌనంగా చూస్తూ ఊరుకోమని, తక్షణమే రోడ్డు మంజూరు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు, రోడ్డు షోలు, వంటా వార్పు వంటి నిరసనలతో జిల్లా యంత్రాంగాన్ని కదిలిస్తామన్నారు. మా ఉద్యమ ఉధృతిని చూసి అయినా అధికారులు స్పందించి రోడ్డు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు.

# అర్హులకే దివ్యాంగ ధ్రువపత్రాలు

**దరఖాస్తులు పెండింగ్లో ఉంచొద్దు...**

**అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్**



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 25:** సదరం--యూడీఐడీ శిబిరాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే దివ్యాంగ ధ్రువపత్రాలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని సదరం--యూడీఐడీ మూల్యాంకన కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, పోర్టల్ పనితీరు, ధ్రువపత్రాల జారీ విధానం తదితర అంశాలను పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు.దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని, అర్హులైన దివ్యాంగులకు ధ్రువీకరణ పత్రాలు త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నూతన యూడీఐడీ మూల్యాంకన కేంద్ర భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన, సంబంధిత వ్యయ అంచనాలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని సందర్శించి ఓపీ విభాగం, రక్తనిధి కేంద్రం, అత్యవసర విభాగం, మందుల నిల్వలు, వార్డులు, రిజిస్టర్లు, పరిసరాలను తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పెన్షన్ డీపీఎం రామకృష్ణ, డా. రాజేష్, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయ, యూడీఐడీ డీఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

**బి ఎస్ పి అశోక్**

**అనార్ పల్లిలో గంజాయి వ్యసనంపై అవగాహన**

**సిర్పూర్(యు),కెరమెరి 25:** యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యంతో పాటు భవిష్యత్తును కూడా దెబ్బతీస్తుందని ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్ అన్నారు.కెరమెరి మండలంలోని అనార్ పల్లి లో గురువారం యాంటీ డ్రగ్స్ అవగాహన సదస్సులో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడారు. గంజాయి వ్యసనం వల్ల మానవ శరీరంపై కలిగే దుష్ప్రభావాలు, కుటుంబ, సామాజిక జీవితంపై పడే ప్రభావాలను వివరించారు. మాదకద్రవ్యాల నిరోధక చట్టం (ఎన్‌డీపీఎస్ చట్టం) కింద గంజాయి వినియోగం, రవాణా, విక్రయాలకు సంబంధించిన నిబంధనలు, శిక్షల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.




ఈ కార్యక్రమంలో వాంకిడి సీఐ వేణుగోపాల్ ఎస్సై సుధాకర్, సర్పంచ్ జాటోత్ శారదా ఉమేష్ నాయక్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, రాజు నాయక్, బానోత్ వెంకట్ నాయక్,, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూటీఎస్ కృషి

**వేతన సవరణ, హెల్త్ కార్డులు, పాత పెన్షన్ అమలుకు డిమాండ్**

**పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆడే ప్రకాష**



**సిర్పూర్(యు),కెరమెరి 25:** విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయులు, ఎస్ఎస్ఏ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూటీఎస్ నిరంతరం కృషి చేస్తోందని ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఆడే ప్రకాష్ పేర్కొన్నారు. గురువారం కెరమెరి మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగ, ఉపాధ్యాయులకు జూలై-2023 నుంచి రావాల్సిన వేతన సవరణ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కేజీబీవీల్లో పనిచేస్తున్న సీఆర్టీ ఉపాధ్యాయులను వేసవి సెలవుల్లో విధులు నిర్వహింపజేసి, అనంతరం వేతనాల్లో కోత విధించడం సరికాదన్నారు.కేజీబీవీ, ఎంఆర్సీ సిబ్బందికి హెల్త్ కార్డులు వర్తింపజేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్యను ఆగస్టు 31 నాటికి పరిగణనలోకి తీసుకుని వర్క్ అడ్జస్ట్మెంట్ నిర్వహించాలని, సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు.సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే కేజీబీవీ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు అందించడంతో పాటు, మహిళా ఉపాధ్యాయులకు వీక్లీ ఆఫ్‌ను సంవత్సరంలో వినియోగించుకునే అవకాశం కల్పించాలని కోరారు.గత ఏడాది సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలను చెల్లించాలని, పాఠశాలల ప్రారంభ సమయాన్ని ఉదయం 9.30 గం, లు నిర్ణయించాలన్నారు.గతంలో చేపట్టిన వర్క్ అడ్జస్ట్మెంట్‌ను సవరించాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ మండల అధ్యక్షుడు జాదవ్ రవీందర్, ప్రధాన కార్యదర్శి కె. శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య సిబ్బందికి యూనిఫాంలు, షూస్ అందజేత

**సిర్పూర్(యు), 25:** మండలంలోని మహాగావ్ గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ఎంపీడబ్ల్యూ కార్మికులకు యూనిఫాంలు, షూస్ తదితర కిట్లను గురువారం గ్రామ సర్పంచ్, సెడ్మాకి జానేరావు పంచాయతీ కార్యదర్శి పంపిణీ చేశారు. గ్రామ పారిశుద్ధ్య నిర్వహణలో కార్మికుల సేవలు కీలకమని వారు పేర్కొన్నారు. విధుల నిర్వహణలో కార్మికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం గ్రామపంచాయతీ బాధ్యతని తెలిపారు. పరిశుభ్రమైన గ్రామ నిర్మాణంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




సిర్పూర్ (యు) గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్మికులకు గురువారం రక్షణ పరికరాలను అందజేశారు. కార్మికుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామ సర్పంచ్ ఓం ప్రకాష్ చేతుల మీదుగా వారికి షూస్ (పాదరక్షలు), గ్లోవ్స్ (చేతి తొడుగులు) పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఓం ప్రకాష్ మాట్లాడుతూ.. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో రాత్రి పగలు శ్రమిస్తున్న పంచాయతీ కార్మికుల ఆరోగ్యం మరియు రక్షణ తమకు ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రమాదాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ పరికరాలను అందజేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్క కార్మికుడు విధి నిర్వహణలో తప్పనిసరిగా వీటిని ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యిధర్శి,కనక అవినాష్, సంజీవ్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు. తమ రక్షణకై పరికరాలు అందజేసినందుకు కార్మికులు సర్పంచ్‌కు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# రోళ్లపహాడ్--కొత్తగూడెం గ్రామాల మధ్య హై లెవెల్ వంతెనకు అనుమతి

**దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం**

**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 25:** వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోళ్ళపహాడ్--కొత్తగూడెం గ్రామాల ప్రజలకు ఊరట లభించనుంది. ఇరు గ్రామాల మధ్య ఉన్న చెక్‌డ్యామ్‌పై వరద నీరు ఉప్పొంగడంతో ప్రతి ఏటా బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయేవి. దీంతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేకపోవడం, రైతులు వ్యవసాయ పనులకు చేరుకోలేకపోవడం, అత్యవసర వైద్య సేవలు అందక ప్రజలు ఇబ్బందులు పడేవారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి ప్రత్యేక చొరవ తీసుకుని రూ.15 లక్షల వ్యయంతో హై లెవెల్ వంతెన నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేయించినట్లు గ్రామస్థులు తెలిపారు. వంతెన నిర్మాణం పూర్తయితే ఇరు గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు రోళ్ళపహాడ్ గ్రామపంచాయతీ తరఫున సర్పంచ్ అనుముల రాజేష్‌తో పాటు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి నిధులు మంజూరు చేయించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. వంతెన నిర్మాణంతో ప్రాంత అభివృద్ధికి దొహద పడుతుందని ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఆసుపత్రిలో ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభం

**రోగులకు శుద్ధ జలాలందించాలన్న కలెక్టర్ హరిత**

**కాగజ్‌నగర్ ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 25:** వైద్య సేవల కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఎల్లా గౌడ్ తోటలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో హైదరాబాద్‌కు చెందిన పవర్ మెక్ ఇండస్ట్రీస్ సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా అందించిన ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను గురువారం ఆమె ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులకు నాణ్యమైన తాగునీరు అందించడం అవసరమని పేర్కొన్నారు. ఆర్ఓ ప్లాంట్ ప్రతిరోజూ సక్రమంగా పనిచేసేలా పర్యవేక్షించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. సామాజిక సేవా దృక్పథంతో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన సంస్థ ప్రతినిధులను అభినందించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆసుపత్రి సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు.అనంతరం పట్టణంలోని 11వ వార్డు బాలాజీనగర్‌లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేసి, వాటిని తిరిగి సేకరించి యాప్‌లో వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**,మంచిర్యాల ప్రతినిధి 25:** ప్రజా ఆరోగ్యం దృష్ట్యా జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, ల్యాబ్, పరిసరాలను పరిశీలించి అధిక శాతం నమోదు అవుతున్న వ్యాధులు, అందిస్తున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య రంగ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలను ఆధునికరిస్తూ, ఆధునిక సాంకేతిక పరికరాలను సమకూర్చి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది నిధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల





విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యా రంగంలో ఆచరణాత్మక మార్పులను తీసుకువస్తూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులకు కార్యక్రమం నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఎన్యుమరేషన్ ఫారాలు అందజేయడం, తిరిగి సేకరించడం, వివరాల నమోదు అంశాలలో జాగ్రత్త వహించాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించి తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.